ప్రజాశక్తి

మంగళవారం 2 మే 2023

8 పేజీలు





విశాఖపట్నం అనకాపల్లి

ఘనంగా మేడే

- విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో వాడవాడలా ఎగిరిన ఎర్రజెండాలు
- వేడుకల్లో పెద్ద సంఖ్యలో పాల్గొన్న కార్మికవర్గం



విశాఖ నగరంలో సిఐటియు ఆధ్వర్యాన సాగుతున్న కార్మిక మహా ప్రదర్శన

విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో మేడే వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. వాడవాడలా ఎర్ర జెండాలు ఎగిరాయి. 'వర్థిల్లాలి మేడే, ఎర్రజెండా జిందాబాద్' నినాదాలతో అన్ని ప్రాంతాలూ మార్మోగాయి. ఓ వైపు జోరువాన కురుస్తున్నా.. పెద్ద సంఖ్యలో కార్మికులు ఈ వేడుకల్లో పాల్గొనడం విశేషం.

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్

మేడే అమరవీరుల స్ఫూర్తితో కార్మిక చట్టాలను, మిగతా 2లో..

మేడే స్ఫూర్తితో ఉద్యమించాలి

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

ఎనిమిది గంటల పని దినం కోసం 136 సంవత్సరాల క్రితం చేసిన పోరాటం ఎప్పటికీ కార్మికులకు స్ఫూర్తిదాయకమేనని సిఐటియు అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కోటేశ్వరరావు అన్నారు. పని గంటలు పెంచి కార్మిక హక్కులపై దాడి చేస్తున్న మోడీ ప్రభుత్వ విధానాలను పోరాటాల ద్వారా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. అనకాపల్లి జిల్లా కేంద్రంలోని మిగతా 2లో..



అనకాపల్లిలో జరిగిన సభలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు

చల్లబడ్డ వాతావరణం

వర్షంతో ప్రజలకు ఉపశమనం



ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

ఉష్ణోగ్రతలు, ఉక్కబోతతో ఉక్కిరిబిక్కిరవుతున్న జనానికి సోమవారం కురిసిన వర్షం ఊరటనిచ్చింది. ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు వర్షం పడ్డంతో వాతావరణం చల్లబడింది. ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల మధ్య అనకాపల్లి జిల్లాలో 33.9 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అత్యధికంగా చీడికాడ మండలంలో 73.2, అత్యల్పంగా గొలుగొండలో 8.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అనకాపల్లి జిల్లాలోని 24 మండలాల్లో చీడికాడ మండలంలో 73.2, బుచ్చెయ్యపేటలో 58, రోలుగుంటలో 56.8, మాడుగులలో 49.6, కోటవురట్లలో 47, నర్సీపట్నంలో 45.2, రావికమతంలో 44.8, చోడవరంలో 43.8, అచ్యుతాపురంలో 42.6, ఎస్.రాయవరంలో 41.2, పాయకరావుపేటలో 32.4, మాకవరపాలెంలో 32.4, రాంబిల్లిలో 28.4, మునగపాకలో 27, పరవాడలో 26.4, నక్కపల్లిలో 25.8, సబ్బవరంలో 24.8, యలమంచిలిలో 22.4, అనకాపల్లిలో 21.2, కె.కోటపాడులో 20.2, నాతవరంలో 18.6, దేవరాపల్లిలో 14.2, కశింకోటలో 10.2, మిగతా 2లో..

ముగిసిన ఇంటర్ ఇనిస్టిట్యూషనల్ ఛాంపియన్‌షిప్

వార్త 2లో..

మేడే స్ఫూర్తితో ఉద్యమించాలి

(మొదటి పేజీ తరువాయి..) బైపాస్ రోడ్‌లో మేడే సందర్భంగా సిఐటియు జెండాను ఆయన సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం లేబర్ కోడ్‌ల పేరుతో కార్మిక హక్కులను మోడీ ప్రభుత్వం దెబ్బతీయాలని చూస్తోందన్నారు. లేబర్ కోడ్స్ అమల్లోకి వస్తే కార్మికులకు ఉద్యోగ భద్రత, చట్టపరమైన సౌకర్యాలు ఉండవన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరించి దేశ ప్రయోజనాలకు నష్టం కలిగించే విధానాలను మోడీ అమలు చేస్తున్నారని అన్నారు. కార్మిక హక్కుల రక్షణ కోసం ఐక్యంగా ఉద్యమించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు గంటా శ్రీరామ్, రమణ, చలపతి తదితరులు పాల్గొన్నారు.

చల్లబడ్డ వాతావరణం

(మొదటి పేజీ తరువాయి..) గొలుగొండలో 8.2 మిల్లీమీటర్లు చొప్పున వర్షం కురిసింది. **విశాఖపట్నం :** విశాఖ నగరంలో సోమవారం తెల్లవారు జాము నుంచి భారీ వర్షం కురిసింది. చాలా కాలనీల్లో మురుగునీరు కాలువల్లోంచి రోడ్లపైకి చేరింది. చిరు వ్యాపారులు, ప్రయాణికులు జోరువానతో ఇబ్బందులు పడ్డారు.

అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖ నగరంలో జివిఎంసి 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన పలు రోడ్ల అభివృద్ధి పనులను, పూర్తి కావాల్సిన పనులను జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ ప్రాజెక్ట్ ఇంజినీరింగ్ అధికారులతో కలిసి సోమవారం పరిశీలించారు. పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

నరవ ప్రకాశరావుకు సన్మానం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : బాలల హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తున్న ఎవిఎన్ కాలేజీ మాజీ వైస్ ప్రిన్సిపాల్ నరవ ప్రకాశరావును అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ ఆధ్వర్యాన ఘనంగా సత్కరించారు. ఆయన సేవలను వక్తలు కొనియాడారు.

స్పందనకు వినతుల వెల్లువ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన స్పందనకు 49 విజ్ఞప్తులు అందాయి. ప్రజల నుంచి వచ్చే స్పందన వినతులకు సకాలంలో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. జెసి.విశ్వనాథన్, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి, ఇతర అధికారులతో కలిసి కలెక్టర్ వినతులు స్వీకరించారు. జివిఎంసి స్పందనకు 28 విజ్ఞప్తులు అందాయి. మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, అదనపు కమిషనర్ డాక్టర్ వి.సన్యాసిరావు పాల్గొన్నారు. డయల్ యువర్ సిపి కార్యక్రమానికి 16 ఫిర్యాదులు అందాయి. నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ త్రివిక్రమ వర్మ ఫిర్యాదుదారులతో మాట్లాడారు. అలాగే నగర పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన స్పందనకు 38 మంది ఫిర్యాదుదారుల నుంచి విజ్ఞప్తులు అందాయి.



పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులతో నిర్వాహకులు

ముగిసిన ఇంటర్ ఇనిస్టిట్యూషనల్ ఛాంపియన్‌షిప్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖ జిల్లా టేబుల్ టెన్నిస్ సంఘం ఆధ్వర్యంలో ఎన్ఎస్‌టిఎల్‌లో నిర్వహించిన ఇంటర్ ఇనిస్టిట్యూషనల్ టీం ఛాంపియన్‌షిప్ టేబుల్ టెన్నిస్ పోటీలు సోమవారంతో ముగిసాయి. జిల్లా నుంచి 15 ఇనిస్టిట్యూషన్లకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమంలో ఎన్ఎస్‌టిఎల్ డైరెక్టర్ డాక్టర్ వై.శ్రీనివాసరావు, జాతీయ అథ్లెటిక్ క్రీడాకారిణి హారిణి, జిల్లా టేబుల్ టెన్నిస్ సంఘం ప్రెసిడెంట్ జెకె.నాయక్‌లు ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు షీల్డు మెడల్స్ బహూకరించారు. కార్యక్రమంలో విశాఖ జిల్లా టేబుల్ టెన్నిస్ సంఘం కార్యదర్శి డివిఎస్‌వై.శర్మ, చీఫ్ రిఫరీ బివిఎస్ఎన్.మూర్తి, ఎల్.కన్నబాబు, ఎస్.ప్రభాకర్‌రావు, జయరావు, సాహూ పాల్గొన్నారు. పోర్టు ట్రస్ట్‌కు చెందిన బివిఎస్.రామారావు, వి.మోహన్ రావు, కెవిఎంఎం.పాత్రో, వి.ధనరాజుల జట్టు ప్రథమ స్థానంలో నిలవగా, రైల్వేస్‌కు చెందిన టి.శ్రీకాంత్ రాజు, కె.కిరణ్‌ల జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. మూడో స్థానంలో ఎల్ఐసి ఆఫ్ ఇండియా, కార్పొరేట్ జట్లు సంయుక్తంగా నిలిచాయి.

సిపిఎస్ రద్దు చేసే వరకూ పోరాటం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించే వరకూ తాము చేపట్టిన ఉద్యమాన్ని ఆపేది లేదని ఆంధ్ర ప్రదేశ్ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకులు స్పష్టం చేశారు. సోమవారం అసోసియేషన్ ఆధ్వర్యంలో వందలాది మంది ఉద్యోగులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా గుడివాడ గురునాథరావు విగ్రహం వద్ద నుంచి సెంట్రల్ పార్క్ మీదుగా ర్యాలీగా తిరుగుతూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఉమెన్స్ కాలేజీకి ఎదురుగా సభ నిర్వహించారు. ఉత్తరాంధ్ర జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పి.రఘువర్మ, పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు మాట్లాడారు. పెద్ద సంఖ్యలో అసోసియేషన్ నేతలు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి..

హక్కులను కాపాడుకుందామని, కార్మికులకు ద్రోహం చేసే ప్రభుత్వాలను గద్దెదింపడానికి కార్మికవర్గం సిద్ధం కావాలని సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా సోమవారం సిఐటియు విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సుమారు 350 సెంటర్లలో పతాకావిష్కరణలు జరిగాయి. ఆశీలుమెట్ట జంక్షన్‌లో భారీ ప్రదర్శన, సభ నిర్వహించారు. ఆర్‌టిసి కాంప్లెక్స్ లలితా జ్యూయలరీ నుంచి గురజాడ జంక్షన్ మీదుగా ఆశీలుమెట్ట వరకు ప్రదర్శన జరిగింది. ప్రదర్శన అగ్రభాగాన ఆశా కార్యకర్తలు కోలాటంతో ఆకట్టుకున్నారు. అనంతరం సంఘం సీనియర్ నాయకులు వై.రాజు అధ్యక్షతన సభ జరిగింది. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ మేడే ప్రాధాన్యతను వివరించారు. దేశ స్వాతంత్య్ర పోరాట రోజుల్లో హక్కులు, చట్టాల కోసం పోరాడితే దేశంలో 44 కార్మిక చట్టాలు అమలులోకి వచ్చాయన్నారు. బిజెపి ప్రభుత్వం నేడు వాటిని 4 లేబర్ కోడ్స్‌గా మార్చివేసి కార్మికులకు తీరని అన్యాయం చేసిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తోందని మండిపడ్డారు. ఈ క్రమంలో స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం ఈ నెల 3న తలపెట్టిన రాస్తారోకోలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ గౌరవ అధ్యక్షురాలు పి.మణి, అధ్యక్షులు పద్మ, జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు టి.నూకరాజు, పి.వెంకటరావు, పోర్టు కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు బి.జగన్ మాట్లాడారు. సిఐటియు అనుబంధ సంఘాల నేతలు ఎం.సుబ్బారావు, పైడిరాజు, మేరీ, సీతా, అలివేలు, జి.అప్పలరాజు, యుఎస్ఎన్.రాజు, చంద్రశేఖర్, చంద్రమౌళి, సంతోష్, కె.కుమారి, అప్పడు, ఎ.సీతాలక్ష్మి, నారాయణ, బాలరాజు, మీసాల అప్పారావు పాల్గొన్నారు.

జివిఎంసి టిఎస్ఆర్ కాంప్లెక్స్ వద్ద జివిఎంసి వాటర్ ఫిల్టరేషన్ ప్లాంట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షులు పి.వెంకటరెడ్డి మేడే జెండా ఆవిష్కరించారు. నాయకులు కె.వెంకటరావు, త్రినాథరావు, చలపతి, కనకరాజు, రాజు పాల్గొన్నారు.

సిపిఎం ఆధ్వర్యాన...

ఎంవిపి.కాలనీ : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద, కార్పొరేట్ విధానాలను కార్మికవర్గం మేడే స్ఫూర్తితో తిప్పికొట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా పిఠాపురం కాలనీలోని పార్టీ జిల్లా కార్యాలయం వద్ద ఆయన ఎర్రజెండా ఎగురవేశారు. పార్టీ మద్దిలపాలెం జోన్ కార్యదర్శి వి.కృష్ణారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జివిఎన్.చలపతి, సిఐటియు నాయకులు పి.వెంకటరావు, అప్పడు మాట్లాడారు. మేడే సందర్భంగా మద్దిలపాలెం, పిఠాపురం కాలనీ, ఎంవిపి, వాల్తేరు, సీతమ్మధార, ఇసుకతోట, వెంకోజీపాలెం, రామాటాకీస్ వంటి 45 కార్మిక పని ప్రదేశాల్లో జెండా ఆవిష్కరణలు చేపట్టారు.

వైసిపి ఆధ్వర్యాన..

వైఎస్ఆర్‌టియు నేత బద్రీనాథ్ ఆధ్వర్యంలో వైసిపి కార్యాలయంలో మేడే వేడుకలు జరిగాయి. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్మిక సంక్షేమానికి సిఎం జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, వైసిపి జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు, ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, నగర మేయర్ హరి వెంకట కుమారి పాల్గొన్నారు.

సిపిఐ, ఎఐటియుసి ఆధ్వర్యాన..

కలెక్టరేట్ : పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, విశాఖపట్నం హార్బర్ అండ్ పోర్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు జెవి.సత్యనారాయణ మూర్తి అన్నారు. మేడే సందర్భంగా యూనియన్ కార్యాలయంలో ఎఐటియుసి జెండాను ఆయన ఆవిష్కరించారు. బిసిహెచ్ మసేన్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు పాల్గొన్నారు. అల్లిపురంలోని సిపిఐ కార్యాలయంలోనూ, విశాలాంధ్ర బుక్ హౌస్ వద్ద జెండా ఎగురవేశారు. ఎఐటియుసి ఆధ్వర్యంలో నగరంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని సంఘం రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ ప్రారంభించారు. ఎపి మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఆధ్వర్యాన కెజిహెచ్ వద్ద మేడే నిర్వహించారు. సభలో సూపరింటెండెంట్ డాక్టర్ అశోక్ కుమార్, జెవి.సత్యనారాయణమూర్తి మాట్లాడారు.


మేడే వేడుకల్లో మాట్లాడుతున్న మంత్రి అమర్‌నాథ్


సెల్యూట్ చేస్తున్న జెవి.సత్యనారాయణ మూర్తి

ప్రజాశక్తి ఆధ్వర్యాన సంబరాలు

విశాఖపట్నం : ప్రజాశక్తి విశాఖ ఎడిషన్ కేంద్రంలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. తొలుత ఎర్రజెండాను స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి యు.రామస్వామి ఎగురవేశారు. సిబ్బంది మేడే ప్రతిజ్ఞ చేశారు. కార్మిక దినోత్సవం ప్రాధాన్యతను వక్తలు తెలియజేశారు. అనంతరం తలపెట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. లెమన్ అండ్ స్పూన్, మ్యూజికల్ ఛైర్, కప్పగంతులు, అంత్యాక్షరి పోటీల్లో ప్రజాశక్తి కుటుంబీకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు పత్రిక ఎడిటోరియల్ బోర్డు సభ్యులు ఎంవిఎస్.శర్మ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ జనరల్ మేనేజర్ ఎం.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రామస్వామి

అందరి పండగ మేడే : ఎంవిఎస్.శర్మ


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

'మేడే అంటే శ్రమకు జీవం పోసే పండగ. శ్రమ లేకుండా ప్రపంచం ముందుకు సాగే ప్రసక్తే లేదు. శ్రమలోంచే సంపద పుడుతుంది. అందుకే ప్రపంచమంతా కుల, మతాలు, ప్రాంతాలు, భాషా భేదాలతో సంబంధం లేకుండా జరుపుకునే ఏకైక పండగ మేడే' అని ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం మాజీ ఎంఎల్‌సి ఎంవిఎస్.శర్మ అన్నారు. సోమవారం సాయంత్రం నగరంలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో డిఫెన్స్ కో - ఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యాన 'మేడే సాంస్కృతిక మేళా'ను ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మేడే నేపథ్యాన్ని, ప్రాధాన్యతను వివరించారు. శ్రమ దోపిడీ ఎలా సాగుతోందో తెలియజేశారు. భవిష్యత్తులో వివిధ ఉద్యోగ, కార్మిక రంగాల్లో పనిచేసే వారంతా నివాస ప్రాంతాల్లో మేడేను జరుపుకునేలా ఆలోచన చేయాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా తలపెట్టిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. డిఫెన్స్ కో - ఆర్డినేషన్ కమిటీ నాయకులు రెడ్డి వెంకటరావు, పబ్లిక్ సెక్టార్ కో -ఆర్డినేషన్ కమిటీ నాయకులు జ్యోతీశ్వరరావు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అదీప్ రాజ్‌ను కలిసిన అవనాపు

ఎంవిపి.కాలనీ : పెందుర్తి శాసన సభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్‌ను వైసిపి శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల యువజన విభాగం జోనల్ ఇన్‌ఛార్జ్ అవనాపు విక్రమ్ రాంపురం గ్రామంలోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువా కప్పి సత్కరించారు.


అదీప్‌రాజ్‌ను సత్కరిస్తున్న విక్రమ్

పాత కమిషనర్ నిర్ణయాలను సమీక్షించండి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : జివిఎంసి పూర్వ కమిషనర్ రాజాబాబు హయాంలో జరిగిన తప్పుడు నిర్ణయాలపై సమీక్ష జరపాలని జనసేన 22వ వార్డు కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ తెలిపారు. ఈ మేరకు నూతన కమిషనర్ సాయికాంత్ వర్మకు వినతిపత్రం అందజేశారు.

పలుచోట్ల సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలు



సుబ్బారెడ్డి జన్మదిన కేక్ కట్ చేస్తున్న పంచకర్ల, కెకె.రాజు, గణేష్ తదితరులు

ప్రజాశక్తి-సీతమ్మధార : టిటిడి చైర్మన్, విశాఖ ఉమ్మడి జిల్లాల వైసిపి కో-ఆర్డినేటర్ వైవి.సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలను అల్లూరి సీతారామరాజు కూడలి వద్ద మేరువ గణేష్ ఆధ్వర్యాన ఘనంగా నిర్వహించారు. జిల్లా పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు, కెకె.రాజు, మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జిల్లా పరిషత్ చైర్మన్ సుభద్ర, జిసిసి చైర్‌పర్సన్ శోభ స్వాతీరాణి కేక్ కట్ చేశారు. అనంతరం 800 మంది పేదలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగరాల కార్పొరేషన్ చైర్‌పర్సన్ సుజాత, డిప్యూటీ మేయర్ సతీష్, కార్పొరేటర్లు అనీల్‌కుమార్‌రాజు, బాణాల శ్రీనివాస్, ద్రోణంరాజు శ్రీవాస్తవ, షాప్ బాబా, పెడాడ రమణికుమారి పాల్గొన్నారు.

ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో సమన్వయకర్త కెకె రాజు ఆధ్వర్యాన కేక్ కట్ చేశారు. పేద ప్రజలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కెకె రాజు మాట్లాడుతూ, వైసిపి ఆవిర్భావం నుంచి జగన్మోహన్‌రెడ్డి వెంటే ఉంటూ పార్టీ అధికారంలోకి రావటానికి సుబ్బారెడ్డి కృషిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు కంపా హనుక్, అల్లు శంకరరావు, స్టాండింగ్ కమిటీ మెంబర్లు సారిపిల్లి గోవింద్, బర్కత్ అలి, కార్పొరేటర్లు కె.అనీల్‌కుమార్‌రాజు, సాడి పద్మారెడ్డి, ఆళ్ల లీలావతిశ్రీనివాస్, పెద్దిశెట్టి ఉషశ్రీ, కంటిపాము కామేశ్వరి, వావిలపల్లి ప్రసాద్, రెయ్యి వెంకటరమణ, చల్లా రజిని, పీలా వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

ఉద్యోగాలకు ఎంపిక

ప్రజాశక్తి- భీమునిపట్నం : స్థానిక ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో 2023 ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలల్లో ప్రైవేట్ కంపెనీల ప్రతినిధులు నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ఐదుగురు విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు ఆయా కోర్సుల్లో ఫైనల్ ఇయర్ చదువుతూ ఉన్నారు. "ఉద్యోగ విజయోత్సవం" పేరిట సోమవారం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఇసిఇ బ్రాంచ్‌కు చెందిన నవ్యశ్రీ, తనుశ్రీ, ఫర్జియా బేగం ఎస్‌ఎల్‌బి కంపెనీలో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వీరికి రూ.4.6లక్షల వార్షిక వేతనం లభించనుంది. సిఎంఇ బ్రాంచికి చెందిన ఎన్ భావన స్మార్ట్ డి వి టెక్నాలజీస్‌లో ఉద్యోగానికి రూ.2.7లక్షల వార్షిక వేతనంతో ఎంపికయ్యారు. ఇసిఇ బ్రాంచికి చెందిన లక్ష్మీప్రసన్న కు విప్రో కంపెనీ యాజమాన్యం నాలుగేళ్ల పాటు ఏడాదికి రూ.15 వేలు, రూ.17వేలు, రూ.19 వేలు స్టైఫండ్ ఇచ్చి బి టెక్ చదివించనుంది. వీరందరికీ ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు సర్టిఫికెట్లు, నియామకపత్రాలు అందజేశారు. వారి ప్రతిభను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు, ఎండిఒ, పి.వెంకటరమణ, ప్రిన్సిపల్ సిహెచ్ మురళీకృష్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

స్పందనకు 6 అర్జీలు

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి ఒకటో జోన్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందనలో పలు సమస్యలపై ఆరు అర్జీలు అందాయి. ఇందులో పట్టణ ప్రణాళిక విభాగం, ఇంజినీరింగ్, యుసిడి విభాగాలకు సంబంధించి చెరొక అర్జీ, రెవెన్యూ విభాగానికి సంబంధించి మూడు అర్జీలు అందాయి. జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాముకు అర్జీలు అందజేశారు.

తప్పిన పెను ప్రమాదం

ప్రజాశక్తి -ములగాడ : సోమవారం కురిసిన అకాల వర్షానికి యారాడ గ్రామంలో తాటి చెట్లు విరిగి కరెంటు వైర్లు మీద పడటంతో స్తంభాలు నేలకొరిగాయి. రెండు చోట్ల రోడ్డుకడ్డంగా విద్యుత్ స్తంభాలు పడిపోయాయి. దీంతో వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఆ ప్రాంతమంతా విద్యుత్‌కు అంతరాయం కలిగింది. విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖాధికారులు సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని పునరుద్ధరణ పనులు చేపట్టారు. విద్యుత్తు సరఫరాను పునరుద్ధరించారు.

వేతన ఒప్పందం అమలు కోరుతూ నిరసన

ప్రజాశక్తి-ఉక్కునగరం : విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో వేతన ఒప్పందం అమలుచేయాలని కోరుతూ యువ కార్మికులు సోమవారం ప్లకార్డులు పట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా ఎన్నో ఆర్థిక ప్రయోజనాలను కోల్పోయామని, అండమాన్, ఎల్‌టిసి, ఎల్ఎల్‌టిసి, లీవ్ ఎన్‌క్యాస్‌మెంట్, హౌస్ బిల్డింగ్ అడ్వాన్స్, ఇంట్రెస్ట్ సబ్సిడీ, ప్రొడక్షన్ ఇన్సెంటివ్ తదితర ఎన్నో ఆర్థికపరమైన బెనిఫిట్స్ కోల్పోయామని ఆవేదన వ్యక్తంచేశారు. 2017 వేతన ఒప్పందం 2021 అక్టోబర్‌లో ఎన్‌జెసిఎస్‌లో ఎంఒయు జరిగినా నేటికీ అమలు చేయకపోవడం అన్యాయమన్నారు. తక్షణమే యూనియన్లు చొరవ తీసుకొని యాజమాన్యంపై ఒత్తిడి తీసుకొచ్చి వేతన ఒప్పందం అమలయ్యేలా కృషిచేయాలని కోరారు. లేకుంటే మొత్తం యువ కార్మికులు యూనియన్లకతీతంగా తమ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వందలాది యువ కార్మికులు పాల్గొన్నారు.

ఆలయ స్థలం కబ్జాకు యత్నం

ప్రజాశక్తి -మధురవాడ : మహావిశాఖ 8 వార్డు పరిధి మిథిలాపురి ఉడా కాలనీ శివాలయం సమీపంలో కేటాయించిన సుమారు 1300 గజాల భూమిని శ్రీ రామలింగేశ్వర చారిటబుల్ ట్రస్ట్‌కు 2003లో ఉడా అందించిందని, దీన్ని కబ్జా చేసేందుకు ఒక వ్యక్తి ప్రయత్నిస్తున్నారని ట్రస్ట్ సభ్యులు ఆరోపించారు. సోమవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ, లిఖితపూర్వకంగా ఉడా 2003లో ఈ స్థలాన్ని కల్యాణ మండపం నిర్మాణం కోసం అందించిందని తెలిపారు. ఆదివారం ఈ స్థలం తనదంటూ ఒక వ్యక్తి కబ్జా చేసేందుకు ప్రయత్నం చేశారని చెప్పారు. ఈ స్థలంలో ఇప్పటికే అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, విలువైన ఈ భూమిని కాజేసేందుకు కొందరు నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. దీనిపై స్థానిక కార్పొరేటర్ లోడగల అప్పారావు దృష్టికి తీసుకెళ్లగా పూర్తిస్థాయి విచారణ జరిపి న్యాయం చేసేందుకు కృషి చేస్తానని చెప్పారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు ధనుంజయరావు, త్రిమూర్తురాజు, కోటేశ్వరరావు, నరసింహనాయుడు తదితరులు పాల్గొన్నారు.

వేములవలసలో ఇళ్ల పట్టాల పంపిణీ

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం మండలం వేములవలస గ్రామ పంచాయతీలో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కుల, మత, ప్రాంతీయ బేధం లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేలా జగన్మోహన్ రెడ్డి ఏర్పాట్లుచేశారని తెలిపారు. తహశీల్దార్ లోకవరపు రామారావు మాట్లాడుతూ, వేములవలస రెవెన్యూలో గతంలో 459 ఇళ్ల స్థలాలు కేటాయించామని తెలిపారు. ఇంకా ఎవరైనా అర్హులుంటే సచివాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని, 90 రోజుల్లో పట్టాలు ఇస్తామని తెలిపారు. జడ్‌పిటిసి సభ్యులు కోరాడ వెంకటరావు మాట్లాడుతూ, ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ మాధవి, తహశీల్దార్ లోకవరపు రామారావు, ఎంపిడిఒ అడప లవరాజు, ముత్తంశెట్టి మహేష్, బంక సత్యం, మజ్జి వెంకట్రావు, ఎంపీపీ శారద ప్రియాంక, వైస్ ఎంపీపీలు పాండ్రంకి శ్రీను, బొట్ట రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జగనాసుర పాలనకు అంతం పలకాలి

ప్రజాశక్తి- భీమునిపట్నం : ప్రజా వ్యతిరేక విధానాలతో పాటు ప్రతిపక్ష నాయకులపై కక్ష సాధింపు చర్యలు చేపడుతున్న జగనాసుర పాలనను అంతం చేయాలని టిడిపి నియోజకవర్గ ఇంఛార్జి కోరాడ రాజబాబు పిలుపు నిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం పార్టీ నాయకుల, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వైసిపికి చెందిన నాయకులు, కార్యకర్తలే జగన్మోహన్‌రెడ్డిని నమ్మడం లేదని విమర్శించారు. అలాంటప్పుడు జనం ఎలా నమ్ముతారని వ్యాఖ్యానించారు. వైసిపి ప్రభుత్వ విధానాలతో మెజారిటీ ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా టిడిపి ప్రచురించిన జగనాసుర వాల్ పోస్టర్లను చించివేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, నాయకులు పాసి త్రినాథ్‌కుమార్, గరే సదానంద, ఎం సంజీవ్ కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

కిడ్నీ రోగికి పింఛన్ అందజేత

ప్రజాశక్తి - ఆరిలోవ : జివిఎంసి 11వ వార్డు పరిధి వివేకానందనగర్‌లో కిడ్నీ వ్యాధితో బాధపడుతూ డయాలసిస్ చేయించుకుంటున్న జి.వైకుంఠరావుకు మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పింఛన్‌ను సోమవారం అందించారు. వైకుంఠరావు అర్జీ పెట్టుకున్న 10 రోజుల్లో ఆమోదం పొంది పెన్షన్ మంజూరైందని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు వెల్ఫేర్ సెక్రటరీ అప్పలనాయుడు, ఎఎన్ఎం రాధ పాల్గొన్నారు.

సేవల్లో జెసిఐ ఆదర్శం

ప్రజాశక్తి-సీతమ్మధార : సేవా కార్యక్రమాల నిర్వహణలో జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ (జెసిఐ) సంస్థ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తోందని సంస్థ నూతన అధ్యక్షులు రోహితా ఆర్జీ పేర్కొన్నారు. దొండపర్తిలోని ఒక హోటల్‌లో సోమవారం సంస్థ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కొత్త కార్యవర్గం ఏడాది పాటు కొనసాగుతుందని చెప్పారు. విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ నిర్వహిస్తున్నామని చెప్పారు. సంస్థ జోన్ కార్యదర్శి చంద్రమౌళి మాట్లాడుతూ, నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. పలు అంశాలులో ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెసిఐ జోన్ ఉపాధ్యక్షుడు జిఎస్ఎన్.వర్మ, ప్రత్యేక అతిథి రాజేష్‌కుమార్, కార్యదర్శి సిందుజ, కోశాధికారి శివ, కృష్ణకుమారి, సభ్యులు పాల్గొన్నారు.

జోన్ -2 క్రైమ్ ఎసిపిగా సునీల్

ప్రజాశక్తి -కంచరపాలెం : విశాఖ జోన్ -2 క్రైమ్ ఎసిపిగా నియమితులైన బి.సునీల్ ఆర్ అండ్ బి జంక్షన్ వద్ద నున్న కార్యాలయంలో సోమవారం బాధ్యతలు స్వీకరించారు. 2018 బ్యాచ్‌కు చెందిన సునీల్ మొదట కడప, తర్వాత అనకాపల్లిలో డిఎస్‌పిగా విధులు నిర్వహించారు. బాధ్యతలు స్వీకరించిన ఆయనకు పలువురు క్రైమ్ సిఐలు పుష్ప గుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎసిపిగా మోసెస్‌పాల్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి- ములగాడ : హార్బర్ సబ్ డివిజన్ ఎసిపిగా మోసెస్ పాల్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన ఎసిపి శిరీష పోలీస్ ట్రైనింగ్ కాలేజ్ నెల్లూరుకు బదిలీపై వెళ్లారు. మోసెస్ పాల్ 1991 బ్యాచ్‌కు చెందిన సబ్ ఇన్‌స్పెక్టర్. నెల్లూరు జిల్లా కావలికి చెందిన మోసెస్‌పాల్ ప్రకాశం జిల్లాలో పలు స్టేషన్లలో ఎస్ఐగా పనిచేశారు. 2002లో గుంటూరు జిల్లా బదిలీ అయి అక్కడ ఎస్ఐ, సిఐ, డిఎస్‌పిగా పలు ప్రాంతాల్లో పనిచేశారు. సిఐడి విభాగంలో నాలుగేళ్లు పనిచేశారు. గుంటూరు నేర విభాగం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా హార్బర్ సబ్ డివిజన్ సిఐలు, 1 టౌన్, హార్బర్, న్యూ పోర్ట్ , మల్కాపురం ఎస్ఐలు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పటివరకు ఎసిపిగా పనిచేసిన శిరీషకు అభినందనలు తెలిపారు.

ఆహారం పంపిణీ

ప్రజాశక్తి-వేపగుంట : జోన్ -8 పరిధి 488 సచివాలయంలో పనిచేస్తున్న వాలంటీర్ మౌనిక అనారోగ్యంతో మృతిచెందడంతో సచివాలయ అడ్మిన్ రాకేష్ ఆధ్వర్యాన నగరంలోని బిచ్చగాళ్లకు ఆహార పొట్లాలను అందించారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన ఆమెకు మెరుగైన వైద్యం అందించేందుకు అడ్మిన్‌తోపాటు శానిటరీ సెక్రటరీ తీవ్ర ప్రయత్నం చేశారు. అయినా ఫలితం లేకపోయింది. ఆమె మృతి చెందారు. ఆమె పేరుతో పేదలకు సహాయం చేయాలనే సంకల్పంతో సోమవారం ఆహార పొట్లాలను పంపిణీచేశారు. దీంతో సచివాలయ సిబ్బందిని పలువురు అభినందిస్తున్నారు.

అలరించిన సినీ సంగీత విభావరి

ప్రజాశక్తి-సీతమ్మధార : వైశాఖి మ్యూజికల్ ఎంటర్ టైనర్స్ వ్యవస్థాపక అధ్యక్షులు, గాయకులు, లెక్చలర్ వీరగంట నారాయణరావు జయంతి సందర్భంగా సోమవారం సాయంత్రం విశాఖ పౌర గ్రంథాలయంలో స్వర నీరాజనం పేరిట ఏర్పాటుచేసిన సినీ సంగీత విభావరి అలరించింది. జన్మ మెత్తితిరా పాటను ఎసిటిఒ నాగేశ్వరరావు, చందురుని మించు పాటను ప్రభాకర్, ఎన్.రాజేశ్వరి, దేవుడే ఇచ్చాడు పాటను మెలోడీ సత్యనారాయణ, తలచినదే జరిగినదా పాటను ఎంవిఆర్, అటు చల్లని వెన్నెల పాటను ఫణి భూషణ్, జ్యోతి, పిలిచిన పలకవు పాటను అమ్మాజీరావు, కందర్ప రాధ, మధురాతి మధురం పాటను గంటి నాగేశ్వరరావు, సూర్యప్రభ, ప్రియతమా నను పలకరించు పాటను కడలి, జ్యోతి, అందానికి అందానివై పాటను ఎమ్మెస్ మాధవ్, సీవీ రాజేశ్వరి, చిగురులు వేసిన పాటను పుండరి కుమార్, సీవీఆర్ ఆలపించి నారాయణరావుకు నివాళుర్పించారు. తొలుత విశాఖ కళా సంఘాల గౌరవాధ్యక్షులు కొణతాల రాజు, ఎసిటిఒ నాగేశ్వరరావు కలిసి ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. రాధారాణి వ్యాఖ్యానం చేసిన కార్యక్రమంలో కళారంగ ప్రతినిధులు సిహెచ్‌వి.సత్యనారాయణ, చెన్నా తిరుమలరావు, ఫణి స్వామి, ఎంవి.రాజశేఖర్, సన్ మూర్తి, వెంకటేష్ మాస్టర్, ఉషా చీరాల, వి.సుశీల, వంశీకృష్ణ, శరత్ చంద్ర, విజయశాంతి పాల్గొన్నారు.

ఘనంగా పివిజి.రాజు జయంతి

ప్రజాశక్తి-సింహాచలం: పివిజి.రాజు 99వ జయంతిని సింహాచల దేవస్థానం గోశాల నందు ఘనంగా నిర్వహించారు. కృష్ణాపురం గోశాల వద్ద ఉన్న ఆయన విగ్రహానికి ఎఇఒ ఆనంద్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన నిరుపేదలకు చేసిన సేవలను, సింహాచలం దేవస్థానం అభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఈ రాంబాబు, హరిరాజు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా మేడే


బైక్ ర్యాలీలో జగ్గునాయుడు తదితరులు



మాట్లాడుతున్న గంగారావు

విశాఖ జిల్లా వ్యాప్తంగా సోమవారం మే డేను ఘనంగా నిర్వహించారు. కార్మికులు ఎర్ర జెండాలను ఎగురవేశారు.

ప్రజాశక్తి -యంత్రాంగం

ములగాడ : సిఐటియు మల్కాపురం జోన్ కమిటీ, జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యాన 60వ వార్డు పరిధిలో మేడే ఉత్సవాలు నిర్వహించారు. సిఐటియు జిల్లా నాయకులు ఎస్.జ్యోతీశ్వరరావు జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా 78వ వార్డు సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు మాట్లాడుతూ, నాడు అశేష త్యాగాలతో సాధించుకున్న హక్కులను నేడు మోడీ ప్రభుత్వం అంబానీ ఆదానీలకు దారాదత్తం చేస్తోందన్నారు. మనరాష్ట్రంలో వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు మోడీ విధానాలకు వంతపాడుతూ ప్రజలకు, కార్మిక వర్గానికి ద్రోహంచేస్తున్నారని విమర్శించారు. ఈ విధానాలపై కార్మిక వర్గం మేడే స్ఫూర్తితో పోరాడాలన్నారు.

63వ వార్డు కాకర్లోవ ప్రాంతం నుంచి బైక్ ర్యాలీని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు ప్రారంభించారు. షిఫ్‌యార్డు నుంచి కోరమండల్ గేట్ వరకు, ములగాడ హౌసింగ్ కాలనీలో మరో రెండు ర్యాలీఉ నిర్వహించారు. షిఫ్‌యార్డు, హెచ్‌పిసిఎల్, కోరమండల్, జీవీఎంసీ వార్డు ఆఫీసులు, ఆసుపత్రుల వద్ద, ముఠా కార్మికులు, గోడౌన్స్, విడిఆర్ శరత్ చటర్జీ ఐపిఎల్ భవన నిర్మాణ కార్మిక సంఘాల ఆధ్వర్యాన కాకరలోవ, చింతలోవ, త్రినాధపురం, దుర్గానగర్, అల్లూరి సీతారామరాజు కాలనీ, ములగాడ హౌసింగ్ కాలనీ, నెహ్రూనగర్, హనుమాన్ నగర్, గుల్లలపాలెం, ఎకెసి కాలనీల్లో సిఐటియు ఆధ్వర్యాన ఎర్ర జెండాలను ఏగురవేశారు. సిఐటియు మల్కాపురం జోన్ అధ్యక్ష కార్యదర్శులు కె.పెంటారావు, ఆర్.లక్ష్మణమూర్తి మేడే పతావిష్కరణలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో రమణమూర్తి, అధ్యక్షులు బిఎస్ఎన్.రాజు, సిఐటియు నాయకులు పి.పైడిరాజు, గోపాల్, సత్యారావు, ఎల్.కృష్ణ, సత్యారావు, వి.బాబూరావు, పి.రామారావు, జి.నరేష్, ప్రేమ్, శ్రీను, రాజు, వాసు, జె.రామునాయుడు ఎం.ఆదినారాయణ, కె.నూకరాజు, కె.రమణ, బి.రాంబాబు, సూరిబాబు, డి.రాము, గంగులు, అప్పలనాయుడు, అప్పారావు, జి.నాయుడు, తాతబ్బాయి, ఎస్‌కె.హుస్సేన్, వై.గంగాధర్, లెనిన్, వి.సాయి, ఆర్.విమల, మీనా, రవణమ్మ, రాజేశ్వరి, దుర్గ, లక్ష్మి పాల్గొన్నారు.

ఐఎన్‌టియుసి ఆధ్వర్యాన కోరమాండల్ సమీపంలోని యూనియన్ కార్యాలయం నుంచి శ్రీహరిపురం, యారాడ పార్కు, వెంకన్నపాలెం మీదుగా మల్కాపురం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోగ విల్లి నాగభూషణం, మంత్రి రాజశేఖర్, ఎస్.తాతబాబు, యు.అగస్టీన్, వి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గోపాలపట్నం : సిఐటియు గోపాలపట్నం కమిటీ ఆధ్వర్యాన గోపాలపట్నం పరిసర ప్రాంతాల్లో అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆర్‌టిసి సింహాచలం డిపో వద్ద సిఐటియు నాయకులు బలివాడ వెంకట్రావు, గోపాలపట్నం సిఐటియు కార్యాలయం వద్ద సిఐటియు నగర అధ్యక్షులు పి.వెంకటరెడ్డి, బుచ్చిరాజుపాలెం జీవీఎంసీ కార్యాలయం వద్ద సిఐటియు నాయకులు పి.అనసూయ, 89 91, 92 వార్డుల కార్యాలయాల వద్ద సిఐటియు నాయకులు అరుణపతాకాలను ఆవిష్కరించారు. గోపాలపట్నం సిఐటియు కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఉరుకుటి రాజు, మల్లేష్, బి.శివాజీ, రాజు, జి.మురళి పాల్గొన్నారు.

తగరపువలస : స్థానిక సిఐటియు కార్యాలయం వద్ద యూనియన్ జెండాను ఆర్ఎస్ఎన్ మూర్తి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రవ్వ నరసింగరావు, ఎస్ అప్పలనాయుడు, డి.బాబాజీ, పంపాన సూర్య నారాయణ, కర్రి రాము, సోమి వెంకట్, నీలాతి రాము, పల్లా పెంటరాజు తదితరులు పాల్గొన్నారు. భీమిలి రోడ్డు ఆటో స్టాండ్, ముఠా, తోపుడు బండ్లు, ప్రైవేట్ మార్కెట్ ముఠా, వై జంక్షన్ షిరిడీ సాయి ఆటో స్టాండ్, స్థానిక ముఠా, మినీ ట్రాన్స్ పోర్ట్, మెకానికల్ స్టాండ్, ఎన్ఆర్ఐ ఆసుపత్రికి వెళ్ళే దారిలో ఉన్న ఆటో స్టాండ్ ప్రాంతాల్లో సిఐటియు అనుబంధ సంఘాల నాయకులు యూనియన్ జెండాలు ఎగుర వేశారు. ఈ కార్యక్రమాల్లో సిహెచ్.శివారెడ్డి, రాము, ఇంటి రాంబాబు, ఆర్.చిన్నారావు పాల్గొన్నారు. భీమిలి చిన్న బజారు ఆటో, ముఠా తదితర చోట్ల యూనియన్ నాయకులు జెండాలను ఎగుర వేశారు

మధురవాడ : వాంబే కాలనీ, స్వతంత్రనగర్, మధురవాడ మార్కెట్, రాజీవ్ గృహకల్ప, పిఎం.పాలెం తదితర ప్రాంతాలలో సిఐటియు ఆధ్వర్యాన జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు డి.అప్పలరాజు. పి.రాజుకుమార్, ఎంవి.ప్రసాద్, 6వ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ కె.సీతారాం, ఎం.రాము, సిహెచ్.అప్పల నాయుడు, ఈశ్వరరావు, జి.కిరణ్, సిహెచ్.శేషు, కె.నాగరాజు, బాబు, జాన్, పప్పి, కొండలరావు తదితరులు పాల్గొన్నారు. సీపీఐ కార్యాలయం వద్ద ఏరియా కార్యదర్శి వాండ్రాసి సత్యనారాయణ జెండా ఎగరవేసారు. నగరంపాలెంలో ఎమ్ సంధ్య కుమారి, శివశక్తినగర్‌లో కేశవయ్య, పాత మధురవాడలో కె.కుమార్, మల్లయ్యపాలెంలో త్రినాథ్, హైస్కూల్ వద్ద ముఠా కార్మికుల మేస్త్రీ ఎమ్ బంగారయ్య పతాకాలను ఆవిష్కరించారు. కొమ్మాది కూడలిలో జనసేన ఆధ్వర్యాన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నక్క శ్రీధర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి : పెందుర్తి కూడలి, సుజాతనగర్, ఆటో సెంటర్లలో సిపిఎం జోన్ కార్యదర్శి బి.రమణి, 95వ వార్డు పరిధి జ్యోతినగర్‌లో సిఐటియు నాయకులు బిటి.మూర్తి, శ్రామిక నగర్‌లో ఐద్వా నాయకులు బి.అనంతలక్ష్మి, స్లీపర్ కంపెనీ వద్ద సిఐటియు నాయకులు శంకరరావు, అప్పలసి కాలనీలో తిరుపతిరావు, బంటా కాలనీలో ఐద్వా నాయకులు లక్ష్మి, కార్మికనగర్‌లో రామారావు ఆధ్వర్యాన పతాకాలను ఎగురవేశారు. పెందుర్తిలో ర్యాలీ, బహిరంగసభ నిర్వహించారు.

సీతమ్మధార : అక్కయ్యపాలెం జగ్గారావు బ్రిడ్జ్ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యాన వేడుకలు నిర్వహించారు. 26వ వార్డు కార్పొరేటర్ ముక్కా శ్రావణి, వార్డు టీడీపి అధ్యక్షులు ముక్కా కిషోర్‌కుమార్, ఎఐటియుసి జిల్లా నాయకులు కె.సత్తిబాబు ముఖ్య అతిథిలుగా హాజరై మేడే జెండాను ఎగురవేశారు. నూతన కమిటీని ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్‌గా వి.రామకృష్ణ, సెక్రెటరీ వి.వెంకటరమణ, క్యాషియర్ డి.సన్యాసిరావును ఎన్నుకున్నారు.

గాజువాక : గాజువాక జోన్ పరిధిలో సిఐటియు ఆధ్వర్యాన 45 ప్రాంతల్లో మేడే జెండాను ఆవిష్కరించారు. శ్రీనగర్, సుందరయ్య కాలనీ, కుంచమాంబ కాలనీ, దశమకొండ, అప్పన్న కాలనీ, అక్కిరెడ్డిపాలెం, మింది, జోగవానిపాలెం, గాజువాక ఆటోనగర్ ప్లస్ ఫోర్ జి కంపెనీ, విషెస్ కంపెనీ, బానోజీతోట ఏరియాల్లో జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎం.రాంబాబు, లోకేష్, అప్పారావు, పల్లె నర్సింగరావు, దాసరి అప్పారావు, కిరీటం పాల్గొన్నారు.

రామచంద్రనగర్, గాంధీనగర్, రిక్షాకాలనీ ఏరియాల్లో సిఐటియు నాయకులు కెఎం.శ్రీనివాసరావు, ఎం.రాంబాబు జెండాలను ఆవిష్కరించారు. సిఐటియు నాయకులు రమణ, స్టాలిన్, లక్ష్మి, స్థానిక నాయకులు రామారావు నాయుడు, రామ్‌నాయుడు పాల్గొన్నారు. బాలాజీతోటలో జరిగిన కార్యక్రమంలోమ ఆర్.నాగేశ్వరరావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

తోకాడ సమైక్య అపార్ట్‌మెంట్‌లో...

తోకాడ సమైక్య అపార్ట్‌మెంట్‌లో జరిగిన మేడే కార్యక్రమానికి స్టీల్ సిఐటియు పూర్వ ప్రధాన కార్యదర్శి ఎన్.రామారావు హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అపార్ట్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.వెంకటేశ్వరరావు, ట్రెజరర్ ఎంవి.రమణ, ఉపాధ్యక్షులు తౌడన్న, చిన్నంనాయుడు, చౌదరి, మహిళా కమిటీ నాయకులు స్వప్న, మణి పాల్గొన్నారు.

భెల్ సిఐటియు ఆధ్వర్యాన డెయిరీ గేటు ఎదురుగా జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వి.బాబూరావు, జిటిపి ప్రకాష్, ఎస్.జగన్నాథరావు, కె.పవన్‌కుమార్, కె.దేవుడు, వి ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

పెదగంట్యాడ జంక్షన్‌లో ఆశా వర్కర్లు పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో కోవిరి అప్పలరాజు, గోకాడ కుమారి, పాల వెంకయ్య, భానోజీరావు, సిహెచ్.రాముడు, సిహెచ్.రేణుక, పులి వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గంగవరం పోర్టు గేటు ఎదురుగా గంగవరం పోర్టు ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.జగన్, వైస్ ప్రెసిడెంట్ కొవిరి అప్పలరాజు, ప్రధాన కార్యదర్శి నొల్లి తాతారావు, కోశాధికారి వాసుపల్లి ఎల్లాజీ, నాయకులు పేర్ల నూకరాజు, పాల వెంకయ్య, చోడిపల్లి నూకరాజు, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఆరిలోవ : ఆరిలోవ పరిసర ప్రాంతాల్లో వివిధ సంఘాల ఆధ్వర్యాన మేడే నిర్వహించారు. సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని మే డే జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వి.నరేంద్రకుమార్, ఐసి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

జూ పార్కు కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బాలయ్య జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, వి.నరేంద్రకుమార్, సురేష్, పైడిరాజు, నర్సింగరావు, నరేష్, గణేష్, సోమినాయుడు, రమణమ్మ, పైడమ్మ, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

మధురవాడ : మాధవధార 48 ఎ బస్టాప్ వద్ద సిపిఎం సీనియర్ నాయకులు సనపల ఆంజనేయులు, శ్రీ మాధవ యువజన సమాజం ఆవరణలో సిపిఎం మహిళా నాయకులు సనపల అమ్మలు జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో సిఐటియు నాయకులు కూన వెంకటరావు, సిపిఎం నాయకులు సనపల రామ్‌గోపాల్‌రావు, కె సుధాకరరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నాయనబాబు, నాయుడుబాబు, బీటీ స్వామి, పి పాండురంగారావు, ఎస్‌టివి రమణమూర్తి, కూన సత్యనారాయణ, కూన పార్వతి, యువజన నాయకులు. ఎన్.సంతోష్‌కుమార్, సనపల సత్యమూర్తి, బి.పాపారావు, పప్పల రామచంద్రరావు, పివి రమణ, ఎస్ శంకరరావు, ఎ.ఈశ్వరరావు, పి.వరహాలు పాల్గొన్నారు.

యునైటెడ్ పోర్ట్ అండ్ డాక్ ఎంప్లాయీస్ యూనియన్ విశాఖ డాక్ లేబర్ బోర్డ్ సంయుక్తంగా మేడే వేడుకలు నిర్వహించారు. పోర్టు సి హార్స్ జంక్షన్ వద్ద జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి కె.సత్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్ త్రినాధరావు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

ఉక్కునగరం : స్టీల్ ప్లాంట్ కాంట్రాక్టు లేబర్ యూనియన్ ఆధ్వర్యాన బీసీ గేటు, నమ్మిదొడ్డి, పవర్‌గ్రిడ్, దేశపాత్రునిపాలెం, అప్పికొండ ప్రాంతాలలో మేడే పతాకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు నమ్మి రమణ, జి.శ్రీనివాసరావు, వి వరహాలు, వివి రమణ, ఆర్‌టి రాజు, పైడిరాజు, మల్లేశ్వరరావు, సోమునాయుడు, దేవుడు బండి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

పవర్ గ్రిడ్ కార్పొరేషన్ కంపెనీ వద్ద చంద్రశేఖర్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కెపి సుబ్రహ్మణ్యం, పైలా అప్పారావు, వివి.రమణ, భుల్లారావు, తాతారావు, కృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు. ఉక్కు శ్రామిక సంఘం ఆధ్వర్యాన స్టీల్‌ప్లాంట్‌లోని అమృతరావు విగ్రహం నినాదాలు చేశారు.

విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన దీక్షా శిబిరం వద్ద మేడే జెండాను ఆవిష్కరించారు. జీవీఎంసీ 87 వార్డు పరిధి వడ్లపూడి నిర్వాసిత కాలనీలో శ్రీ రామ భవన నిర్మాణం కార్మిక సంఘం ఆధ్వర్యాన నిర్వహించారు.

విశాఖ స్టీల్ ప్లాంట్ వద్ద సిఐటియు నాయకులు మేడే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పబ్లిక్ సెక్టార్ కో-ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ జ్యోతీశ్వరరావు, సిఐటియు స్టీల్ జోన్ ప్రధాన కార్యదర్శి రామస్వామి, అధ్యక్షులు వైటి దాస్, గౌరవాధ్యక్షులు జె.అయోధ్యరామ్ పాల్గొని మాట్లాడారు.

ఆనందపురం : మండలంలోని ఆనందపురం జంక్షన్, ప్లైవుడ్ కంపెనీ, పూల మార్కెట్ వద్ద సిఐటియు, ఐద్వా ఆధ్వర్యంలో జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, ఐద్వా నాయకులు, ముఠా కార్మికులు, పంచాయతీ వర్కర్స్, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.


మధురవాడలో....



జూ పార్కు వద్ద...


పెందుర్తిలో....


గోపాలపట్నంలో ర్యాలీ...


తోకాడ సమైక్య అపార్ట్‌మెంట్‌లో...


మాధవధారలో...


ఉక్కునగరంలో..

పుచ్చలపల్లి సుందరయ్యకు ఘన నివాళి





మునగపాక మండలం గవర్ల అనకాపల్లి, అనకాపల్లి జిల్లా కేంద్రంలో కార్మిక కర్షక భవనంలో పుచ్చలపల్లి సుందరయ్య చిత్ర పటానికి పూలమాలలు వేపి నివాళులర్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి- మునగపాక రూరల్

దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య జయంతి మండలంలోని గవర్ల అనకాపల్లి గ్రామంలో గల సుందరయ్య విజ్ఞాన కేంద్రం గ్రంథాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. సుందరయ్య చిత్రపటానికి సిఐటియు జిల్లా కోశాధికారి వివి శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆళ్ళ మహేశ్వరరావు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కాండ్రేగుల రామసూర అప్పారావు, పెంటకోట జోగినాయుడు, ఆశా, అంగనాడీ యూనియన్ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. పీడిత ప్రజల కోసం తమ ఆస్తులను, జీవితాలను త్యాగం చేసి ఆదర్శవంత నేతగా పేరుగాంచిన సుందరయ్య ఆశయ సాధనకు అందరూ కంకణబద్ధలు కావాలని ఈ సందర్భంగా వక్తలు పిలుపునిచ్చారు.

అనకాపల్లి : స్థానిక దొడ్డి రాము నాయుడు కార్మిక కర్షక నిలయంలో సోమవారం సుందరయ్య జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఎం సీనియర్ నాయకులు ఎ.బాలకృష్ణ, నాగిరెడ్డి సత్యనారాయణ, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ శంకరరావు మాట్లాడుతూ సుందరయ్య జీవితం ఆదర్శప్రాయమైందన్నారు. భూస్వామ్య కుటుంబంలో పుట్టినా అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడ్డారని కొనియాడారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఆయన చూపిన మార్గం అనేక మార్పులకు దారి తీసిందని, వ్యవసాయ కూలీలకు భూములు దక్కాయని తెలిపారు. ఆయన పోరాట ఫలితంగానే అనేక చట్టాలు చేయబడ్డాయన్నారు. బాల్యం నుంచే అంటరానితనం నిర్మూలన కోసం పోరాడారన్నారు. పార్లమెంట్‌లో ప్రతిపక్ష నాయకుడిగా అనేక నిర్మాణాత్మక సూచనలు చేశారని గుర్తు చేశారు. నేటి పాలకులు కుల, మత, ప్రాంతాల ప్రాతిపదికన విద్వేషాలు రెచ్చగొడుతూ రాజకీయ ప్రయోజనం పొందుతున్నారని, వాటికి వ్యతిరేకంగా పోరాడి దేశాన్ని రక్షించుకోవలసిన అవసరం ఉందని చెప్పారు. కార్యక్రమంలో చలపతి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో భూ దోపిడీ

- మాజీ మంత్రి అయ్యన్న

ప్రజాశక్తి నర్సీపట్నం టౌన్



రాష్ట్రంలో విచ్చలవిడిగా భూముల దోపిడీ జరుగుతుందని, వైసిపి నేతలు దేవదాయ శాఖ భూములను కూడా వదలడం లేదని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు విమర్శించారు. మీడియాకు పంపిన వీడియోలో ఆయన మాట్లాడుతూ, ఇప్పటికే చెరువులు, గ్రావెల్, ఖనిజ, అటవీ సంపద దోపిడీకి గురవుతుందని తెలిపారు. ఇప్పుడు దేవాదాయ శాఖలో భూములు దోపిడీకి గురవుతున్నాయని ఆరోపించారు. రెండేళ్ల క్రితం వరకూ రాష్ట్రంలో అన్ని దేవాలయాలకు కలిపి 4,21,941 ఎకరాల భూమి ఉన్నట్లు లెక్కల్లో చూపించారని, దాదాపు 41,340 ఎకరాలు తగ్గి పోయాయని విమర్శించారు.దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. ఎవరు దోపిడీ చేశారు.. ఈ భూములు ఎవరి దగ్గర ఉన్నవి అనే దానిపై ఇప్పటివరకు చర్యలు ఎందుకు తీసుకోలేదో తెలియ జేయాలన్నారు. ఈ పనులు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కనుసల్లోనే జరుగుతున్నాయన్నారు. ఈ విషయాలు ఐఎఎస్ అధికారులకు తెలియదా? కనిపించలేదా అని ప్రశ్నించారు. మొన్నటి వరకూ రికార్డుల్లో ఉన్న భూమి ఎలా తగ్గిందో ఎవ్వరికీ అర్థం కాలేదన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో ఎన్నో రకాలుగా దోపిడీలు జరుగుతున్నాయని, చిన్న పిల్లలకి ఇచ్చే పాలు సైతం నేడు ఇవ్వటం లేదన్నారు. దేవుడికి సమర్పించుకున్న మొక్కులు, ముడుపులు దోపిడీకి గురవుతున్నాయన్నారు. దీనిపై న్యాయపరమైన విచారణ జరిపించి, ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.



బాధితుల సమస్యలు వింటున్న కలెక్టర్ రవి, జెసి జాహ్నవి

స్పందన దరఖాస్తుల పరిష్కారంపై దృష్టి

ప్రజాశక్తి -అనకాపల్లి : స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వస్తున్న అర్జీలకు సంబంధిత అధికారులు దృష్టి పెట్టి సంతృప్తికరమైన జవాబులు ఇవ్వాలని, వారి పనితీరు మరింత మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉందని కలెక్టర్ రవి పటాన్ శెట్టి అన్నారు. సోమవారం కలెక్టరేట్లో జరిగిన స్పందన కార్యక్రమంలో జెసి ఎం జాహ్నవి, డిఆర్వో వెంకటరమణతో కలిసి ఆయన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పందన అర్జీలను పరిష్కరించడంలో డిఆర్డిఏ, వ్యవసాయ శాఖ మెరుగైన ఫలితాలు సాధించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. వారిని స్ఫూర్తిగా చేసుకునే మిగిలిన శాఖల అధికారులు కూడా పనిచేయాలని సూచించారు. స్పందన కార్యక్రమానికి 82 దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

మూసుకున్న సుగర్ ఫ్యాక్టరీల తలుపులు తెరుస్తా

ముత్యాల గార్మెంట్స్ అధినేత ఎంవిఆర్



ఎంవిఆర్‌ను గజమాలతో సత్కరిస్తున్న పలువురు నాయకులు

ప్రజాశక్తి- కె.కోటపాడు

తన రాజకీయ ఆరంగేటం ప్రారంభమైందని, తాను ఎంపీగా పోటీ చేసి గెలుస్తానని, మూసుకున్న సుగర్ ఫ్యాక్టరీల తలుపులు తరిస్తానని ముత్యాల గార్మెంట్ అధినేత, ప్రముఖ వాణిజ్య వేత్త ముత్యాల వెంకటేశ్వరరావు అన్నారు. సుగర్ ఫ్యాక్టరీల్లో పని చేస్తున్న కార్మికుల జీతాలతో పాటు ఫ్యాక్టరీకి చెరకు సరఫరా చేసిన రైతుల ప్రయోజనాల కోసం కృషి చేస్తానని చెప్పారు. తాను రాజకీయానికి కొత్త నిర్వచనం పలుకుతానని, ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా సేవలు అందిస్తానని తెలిపారు. మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు కన్వెన్షన్ హాల్లో ఆదివారం రాత్రి జరిగిన ఆత్మీయ కలయిక కార్యక్రమానికి వెంకటేశ్వరరావుతో పాటు ఆయన కుమారుడు సతీష్ హాజరయ్యారు. వారికి నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తనను ముందుగా చౌడువాడ గ్రామంలో గ్రామ సర్పంచి దాడి ఎరుకు నాయుడు ఆధ్వర్యంలో స్వాగతం పలికి పూలమాలలతో సత్కరించారని తెలిపారు. తమ గ్రామంలో ఉన్న మరిడిమాంబ ఆలయం వద్దకు రావాలని కోరగా, సమయం తక్కువగా ఉన్నందున మరల వస్తానని వారికి చెప్పానని తెలిపారు. పార్టీలకు అతీతంగా ఈ ఆత్మీయ సమ్మేళనానికి విచ్చేసిన మాడుగుల నియోజవర్గం నాయకులందరూ ఎంవిఆర్‌కు తమకు మద్దతు తెలుపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గం ఎంవిఆర్ కన్వీనర్ నాయుడు, ప్రణీత యువసేన సభ్యులు, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న జానకిరామరాజు, రమేష్ తదితరులు

ఘనంగా వైవి.సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-అనకాపల్లి : తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్, వైసిపి ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్చార్జ్ వైవి.సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం వైసిపి ప్రధాన కార్యాలయంలో వేడుకగా నిర్వహించారు. వైసిపి పట్టణ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో సచివాలయాల ఇన్చార్జ్ కొణతాల మురళీకృష్ణ, పట్టణ యువజన విభాగం అధ్యక్షులు జాజుల రమేష్, అధికార ప్రతినిధి ఆళ్ల నాగేశ్వరరావు, పట్టణ కార్యదర్శి గైపూరి రాజు, సింహాచలం దేవస్థానం ధర్మకర్త పంచాడ పద్మ, ఉగ్గిన అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

పలు చోట్ల భారీ వర్షం



వర్షానికి దుక్కు మడిలో చేరిన నీరు

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట

మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు భారీ వర్షం కురిసింది. కొద్ది కాలంగా ఎండ వేడిని తట్టుకోలేక ఇబ్బంది పడుతున్న ప్రజలు వర్షంతో ఉపశమనం పొందారు. ఈ వర్షంపై రైతాంగం హర్షం వ్యక్తం చేస్తున్నారు. చెరకు తోటలకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని రైతులు తెలిపారు. నువ్వు, పెసర, బొబ్బర తదితర పంటలు వేయడానికి ఈ వర్షం దోహదపడుతుందని రైతులు హర్షం వ్యక్తం చేశారు.

కశింకోట : మండలంలో సోమవారం భారీ వర్షం కురిసింది. దీంతో తాళ్ళపాలెం వారపు సంతలో అమ్మకం దారులు. కొనుగోలు దారులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. చిరు వ్యాపారులు గొడుగులు, టార్పాలిన్‌లు వేసికొని వ్యాపారం చేశారు. మధ్యాహ్నం 2 గంటలు తరువాత వర్షం తగ్గడంతో కొంత మేరకు సంత సాగింది.



వర్షం వల్ల బోసిపోయిన తాళ్లపాలెం సంత

కోటవురట్ల : మండల వ్యాప్తంగా సోమవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఎడతెరిపిలేని వర్షం కురవడంతో ఎక్కడ నీరు అక్కడే నిలిచి పోయింది. మధ్యాహ్నం వరకు జనజీవనం స్తంభించింది., కురిసిన వర్షానికి రోడ్లపై నీరు ప్రవహించడంతోపాటు వాగులు వంకలు పొంగిపొర్లాయి. ఎంపీడీవో, సిడిపిఓ కార్యాలయం ఆవరణలోకి నీరు చేయడంతో సిబ్బంది అవస్థలు పడ్డారు.



కోటవురట్లలో కురుస్తున్న వర్షం

నక్కపల్లి : అకాల వర్షంతో వాతావరణ చల్లబడింది.మండలంలో మోస్తారు వర్షం కురిసింది. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు వర్షం కురిసింది. దీంతో వాతావరణం చల్లబడింది. నెల రోజుల నుండి ఎండ వేడిమికి ఇబ్బందులు పడుతున్న ప్రజలు వర్షంతో కాస్త ఉపశమనం పొందారు.

జెఇఇలో ప్రతిభ కనబర్చిన విద్యార్థికి అభినందనలు

ప్రజాశక్తి - దేవరాపల్లి : జేఈఈ ఫలితాల్లో 90 శాతం మార్కులు సాధించిన మండలంలోని బోయిల కింతాడ గ్రామానికి చెందిన పడిదడికల పవన్ కుమార్‌ను ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు సోమవారం సత్కరించి అభినందించారు. మరింత ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. మంచి మార్కులతో ఉన్నత విద్యకు ఉచిత సీటు సాధించుకోవడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.



పవన్ కుమార్‌ను అభినందిస్తున్న డిప్యూటీ సిఎం బూడి



బహుమతి ఇస్తున్న ప్రదీప్‌కుమార్

విజేతలకు బహుమతుల అందజేత

ప్రజాశక్తి -పాయకరావుపేట: అందరికీ మంచి చేసే మనుషుల జ్ఞాపకాలు ఎప్పుడూ మర్చి పోలేమని మల్లవరపు వీరభద్రరావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు, న్యాయవాది మల్లవరపు ప్రదీప్ కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు స్థానిక ఇంద్ర కాలనీలో దళిత నాయకులు మల్లవరపు వీరభద్రరావు 58వ జయంతి సందర్భంగా షటిల్ టోర్నమెంట్‌ను స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పలరాజు, గ్రామ సర్పంచ్ గారా ఉషశ్రీ ప్రసాద్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గూటూరు శ్రీనివాసరావు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు కుందూరు రానా చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ పోటీల్లో నర్సీపట్నం, కోటవురట్ల, నక్కపల్లి, పాయకరావుపేట, తుని పట్టణాలకు చెందిన క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను కనబరిచారు. ఈ పోటీల్లో మొదటి బహుమతి తుని పట్టణానికి చెందిన అనిల్ టీం కైవసం చేసుకుంది. రెండవ బహుమతి పాయకరావుపేటకు చెందిన నాని టీం అందుకుంది.స్థానిక చిత్ర మందిర్ థియేటర్ సెంటర్ వద్ద కీర్తిశేషులు మల్లవరపు వీరభద్రరావు అభిమానుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అభిమానులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు చలికి అచ్చురాజు, గంపల చినరాజు, ఇండుగుపల్లి రమణ, తుమ్మలపల్లి పండు, వార్డ్ మెంబర్ తుమ్మలపల్లి సతీష్,టి.కుమార్ పాల్గొన్నారు.

నేడు దుర్గాలమ్మ పండగ

ప్రజాశక్తి-సబ్బవరం : సబ్బవరం మేజర్ పంచాయతీ పరిధిలోని ఐదు గ్రామాల్లో దుర్గాలమ్మ తల్లి అమ్మవారి పండగ మహోత్సవం ఈనెల 2న మంగళవారం నిర్వహించినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. మే 1న సోమవారం తొలివేల్పు, 2న మంగళవారం అనుపు మహోత్సవం నిర్వహించినట్లు పేర్కొన్నారు. మంగళవారం ఉదయం 5 గంటల నుండి అమ్మవారికి ధూప, దీప, నైవేద్యాలతో ప్రత్యేక పూజలు అభిషేకాలు, కుంకుమ పూజలు నిర్వహించినట్లు తెలిపారు. సాయంత్రం 4 గంటల నుండి సాము గరిడీలతో, చిటికెలు భజనలు, కోలాటాలు, అమ్మవారి వేషాలతో, తీన్మార్ డప్పులతో, భారీ మందు గుండు సామాగ్రితో అమ్మవారి ఘటాలతో పురవీధుల్లో ఊరేగిస్తూ ఘనంగా అణుపు మహోత్సవం నిర్వహించినట్లు వెల్లడించారు. రాత్రి 7 గంటల నుండి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు

విద్యార్థులు లక్ష్య సాధనవైపు సాగాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : విద్యార్థి దశ నుంచే విద్యార్థులు దిశ నిర్దేశం చేసుకొని ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సహకారంతో ఉన్నత శిఖరాలు సాధించాలని మండల పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు సూచించారు. మండలంలోని కొత్త తలారివాని పాలెం మండల పరిషత్ పాఠశాల 58వ వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యారంగానికి పెద్దపీట వేశారని, అమ్మ ఒడి, జగనన్న విద్య దీవెన, నాడు నేడు ద్వారా ఎన్నో పథకాలు విద్యార్థుల కోసం ప్రవేశపెట్టారని తెలిపారు. ఎంఈఓ దివాకర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆకాంక్షలకు అనుగుణంగా చదువుకోవాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెడ్డి నారాయణరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొణతాల ఫణి భూషణ్ శ్రీధర్, ఉపాధ్యాయ పత్రిక ఎడిటర్ శీలా జగన్నాథరావు, అనకాపల్లి మండల పిఆర్టియు కార్యదర్శి రమేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంపిపి సూరిబాబు

భర్త హత్య కేసులో

భార్య, ప్రియుడు, స్నేహితులు అరెస్టు

ప్రజాశక్తి-చోడవరం

తన వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడని భర్తను హతమార్చిన కేసులో భార్యతో పాటు ఆమె తండ్రి, మరో ఐదుగురు వ్యక్తులను చోడవరం పోలీసులు ఆదివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. చోడవరం సిఐ బి శ్రీనివాస్ కథనం ప్రకారం... చోడవరం మారుతీ నగర్‌లో సామిరెడ్డి ప్రీతి తన భర్త ఉద్రాక్ష హరి విజయ్‌తో కలిసి నివాసముంటుంది. ప్రీతికి వారి వెనుక ఇంటిలో నివాసముంటున్న ముంచంగిపుట్ మండలం, చివుకుచింత గ్రామానికి చెందిన బలయాది సింహసాయి ప్రణయ్‌తో వివాహేతర సంబంధం కొనసాగుతోంది. భర్త ప్రతి రోజూ మద్యం తాగి వచ్చి ఈ విషయంపై ప్రీతిని మాటలతో, చేతలతో మానసికంగా శారీరకంగా వేధిస్తున్నాడు. ఆయన వేధింపులు భరించలేక భర్తను చంపి తన ప్రియుడుతో జీవించాలని ప్రీతి భావించింది. దీంతో ఏప్రిల్ 18వ తేదీ 2 గంటలకు ప్రీతితో ఆమె తండ్రి సమరెడ్డి శంకరరావు, ప్రియుడు బలయాది సింహసాయి ప్రణయ్, మారుతీ నగర్‌కు చెందిన ప్రీతి స్నేహితుడు లావేటి లలిన్ కుమార్, అచ్యుతాపురం మండలం, చోడపల్లి గ్రామానికి చెందిన కర్రి రాము, అనకాపల్లికి చెందిన పిట్ల కొండరాజు, ఏ.బషేర్ కలిసి మారుతీ నగర్‌లో ప్రీతి ఇంటిలో ఆమె భర్త మద్యం మత్తులో నిద్రపోతూ ఉండగా దుప్పటి, తలగడ సహాయంతో అతడిని ఊపిరి ఆడకుండా చేసి చంపేశారు. అనంతరం ప్రీతి తన కారులోనే భర్త శవాన్ని తీసుకొని పాడేరు ప్రభుత్వ హాస్పిటల్‌కు తీసుకువెళ్ళి గుండెపోటు వచ్చిందని వైద్యులకు తెలిపింది. అప్పటికే భర్త హరివిజయ్ చనిపోయాడని చెప్పారు. విజయ్ మృతిపై ఆయన బంధువులు అనుమానం వ్యక్తం చేయగా పాడేరు పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇందులో ప్రీతి తండ్రి అయిన సమరెడ్డి శంకరరావు పాడేరు పోలీసులకు లొంగిపోయి జరిగిన నేరాన్ని ఒప్పుకున్నారు. వెంటనే వారు మర్డర్ కేసుగా రిజిస్టర్ చేసి శంకరరావును అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు. కేసును చోడవరం పోలీస్ స్టేషన్‌కు ట్రాన్స్‌ఫర్ చేయగా, ఇక్కడి పోలీసులు సమగ్ర దర్యాప్తు చేసి నిందితులైన మృతుని భార్య ప్రీతి, ఆమె ప్రియుడు బలయాది సింహ సాయి ప్రణయ్, స్నేహితులు లావేటి లలిన్ కుమార్, కర్రి రాము, పిట్ల కొండ రాజు, ఏ.బషేర్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని సీఐ శ్రీనివాసరావు తెలిపారు.

వాహనం ఢీకొని యువకుడు దుర్మరణం

మరో ఇద్దరి పరిస్థితి విషమం



పెద గంగరాజు (ఫైల్‌ఫొటో)

ప్రజాశక్తి- కశింకోట

మండలంలోని నూతన గుంటపాలెం వద్ద జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒక యువకుడు దుర్మరణం చెందాడు. మరో ఇద్దరి పరిస్థితి విషయంగా వుంది. కశింకోట ఎస్ఐ ఆదినారాయణ రెడ్డి కథనం ప్రకారం... కశింకోట మండలం తీడ గ్రామానికి చెందిన అడిగర్ల పెద గంగరాజు (31), లాలం గంగాధర్, గోవాడ వినోద్ ముగ్గురు సోమవారం తెల్లవారుజామున ఎలమంచిలి నుండి అనకాపల్లి వైపు బుల్లెట్ మోటార్ సైకిల్‌పై వస్తున్నారు. మండలంలోని నూతన గుంట పాలెం జంక్షన్ వద్ద జాతీయ రహదారిపై వెనుక నుండి వచ్చిన గుర్తు తెలియని వాహనం వారిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అడిగర్ల పెద్ద గంగరాజు(31) తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ఇద్దరు పరిస్థితి విషమంగా ఉంది. వారిలో ఒకరిని విశాఖ కెజిహెచ్‌కు తరలించారు. అనంతరం ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. మరొకరు అనకాపల్లిలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పెద గంగరాజు మృతదేహానికి అనకాపల్లిలో వంద పడకల ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి, మృతదేహాన్ని వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యువతకు ఉపాధి అవకాశాలు

రాష్ట్ర మంత్రి అమర్‌నాథ్



నియామక పత్రాలు అందజేస్తున్న మంత్రి అమర్‌నాథ్

ప్రజాశక్తి-అనకాపల్లి

విద్యావంతులైన యువతకు జిల్లాలోనే ఉపాధి అవకాశాలు మెండుగా లభించనున్నాయని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. మండలంలోని రేబాక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సోమవారం ఉద్యోగ విజయోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 192 స్కిల్ హబ్స్, పారిశ్రామిక హబ్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే జిల్లాలో అచ్యుతాపురం, పరవాడ మండలాల్లో పారిశ్రామిక వాడలు ఉండగా ప్రస్తుతం అనకాపల్లి దగ్గర కోడూరు, నక్కపల్లిలో పారిశ్రామిక కారిడార్లు రూపొందిస్తున్నామని చెప్పారు. అచ్యుతాపురంలో గ్రీన్ హైడ్రోజన్ పార్కు, నక్కపల్లి పరిసర ప్రాంతాల్లో పెట్రో కెమికల్ పరిశ్రమలు రూపుదిద్దుకుంటున్నాయని తెలిపారు. ఎంపీపీ గొర్లి సూరిబాబు మాట్లాడుతూ అనకాపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రతిభవంతులైన విద్యార్థులను తీర్చిదిద్దుతున్నందుకు కళాశాల సిబ్బందిని అభినందించారు. అనంతరం వివిధ కంపెనీలలో నియమితులైన విద్యార్థులకు నియామక పత్రాలను మంత్రి అమర్నాథ్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం మంత్రి అమర్నాథ్‌ను ప్రిన్సిపల్ ఐవిఎస్ఎస్ శ్రీనివాసరావు సత్కరించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచు మార్టూరు సన్యాసమ్మ, మంత్రి సత్తిబాబు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ కోతతో ఇబ్బందులు

ప్రజాశక్తి-కశింకోట : కశింకోట మండలం తాళ్ళపాలెం ఏపిఇపిడిసిఎల్ పరిధిలో సోమవారం తెల్లవారుజామున 3 గంటలు నుండి 4.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది దీంతో ప్రజలు దోమలు, ఉక్కపోతతో తీవ్ర ఇబ్బందికి గురయ్యారు. రాత్రి సమయంలో విద్యుత్ కోత లేకుండా చూడాలని విద్యుత్ వినియోగదారులు, స్థానికులు కోరుతున్నారు.

7 వరకూ క్రీడా, సాంస్కృతిక ఉత్సవాలు

ప్రజాశక్తి- మునగపాక రూరల్

మండలంలోని గవర్ల అనకాపల్లి గ్రామంలో ఈనెల 1 నుండి 7వ తేదీ వరకు క్రీడా సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించనున్నట్లు సుందరయ్య విజ్ఞాన కేంద్రం, నెహ్రూ యూత్ క్లబ్ నిర్వాహకులు తెలియజేశారు. ప్రపంచ కార్మిక దినోత్సవం, కమ్యూనిస్టు యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య 110 జయంతి, అల్లూరి సీతారామరాజు 100వ వర్ధంతిని పురస్కరించుకొని ఈ ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. తోటాడ, గవర్ల అనకాపల్లి, మూలపేట, టి సిరసపల్లి, వెంకటాపురం, నారాయుడుపాలెం గ్రామాల్లోని విద్యార్థులకు 6వ తేదీ వరకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 7న గవర్ల అనకాపల్లి సుందరయ్య గ్రంథాలయం వద్ద డ్రాయింగ్ పోటీ (అల్లూరి సీతారామరాజు చిత్రం) వ్యాసరచన పోటీ (స్వాతంత్ర్య పోరాటం- అల్లూరి పాత్ర) ఉపన్యాసం (నూతన విద్యా విధానం- పర్యవసానాలు) తదితర అంశాలపై పోటీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అదే రోజు సాయంత్రం విజేతలకు బహుమతి ప్రదానం ఉంటుందని తెలిపారు.



లబ్ధిదారులకు పింఛన్లు అందజేస్తున్న దృశ్యం

కొత్త పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని ఎ.కొత్తపల్లి గ్రామంలో నూతనంగా మంజూరైన 8 పింఛన్లను గ్రామ సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ లబ్ధిదారులకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పథకంలో భాగంగా ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు కొత్త పింఛన్లు మంజూరు చేశారని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చింతల లక్ష్మి వెంకటరమణ, వార్డు మెంబర్లు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్స్,పెద్దలు పాల్గొన్నారు.

ఆదిరెడ్డి వాసు అరెస్టు సరికాదు

ప్రజాశక్తి- కె.కోటపాడు : టిడిపి ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని భర్త ఆదిరెడ్డి వాసును అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అనితెలుగుదేశం పార్టీ మాడుగుల నియోజవర్గం నాయకులు పైలా ప్రసాదరావు అన్నారు. సోమవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చిట్ ఫండ్ కంపెనీలలో రాజకీయ ప్రయోజనాల కోసమే బీసీ నేతలను అక్రమంగా అరెస్టు చేస్తున్నారన్నారు. రాజమహేంద్రవరం మాజీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి అప్పారావును కూడా సిఐడి పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని, ఇది సిగ్గుచేటు అని పేర్కొన్నారు. వివేకానంద రెడ్డి హత్య కేసులో సిబిఐ దూకుడు పెంచడంతో ప్రజల దృష్టిని మళ్లించడం కోసమే ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారన్నారు. ఉత్తరాంధ్రలో మంచి పలుకుబడి ఉన్న ఆదిరెడ్డి భవాని కుటుంబాన్ని అణగదొక్కుటకే జగన్ ప్రభుత్వం ఇటువంటి అక్రమ అరెస్టులు చేస్తుందని ఆరోపించారు.

సిఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

ప్రజాశక్తి-రావికమతం: అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ముక్కా మహాలక్ష్మి నాయుడుకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఐదు లక్షల చెక్కును రాష్ట్ర ప్రభుత్వ విప్, చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ధర్మశ్రీ మాట్లాడుతూ,ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు అనేక రకాల పథకాలు అందిస్తున్నారని కొనియాడారు.



చెక్కును ఇస్తున్న ఎమ్మెల్యే ధర్మశ్రీ

నష్టాల్లో జీడిమామిడి రైతులు

-గణనీయంగా తగ్గిపోయిన జీడిపిక్కల ధరలు
-సిండికేట్లుగా మారిన వ్యాపారులు



ప్రజాశక్తి-గొలుగొండ: గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది జీడిపిక్కల ధరలు గణనీయంగా తగ్గిపోయాయి. దీంతో, జీడిమామిడి సాగు రైతులంతా తీవ్ర నష్టాలు చవి చూశారు. గొలుగొండ, కేడిపేట, కొయ్యూరు పరిసర ప్రాంతాల్లో సుమారు 800 హెక్టార్లలో జీడిమామిడి తోటలు రైతులు సాగు చేస్తున్నారు. వర్షాలు, అనూహ్య వాతావరణ మార్పులతో జీడి మామిడి పూతలు మాడిపోయి ఫలసాయం తగ్గిపోవడంతో రైతులంతా దిగాలు పడ్డారు. దీనికి తోడుగా జీడి పిక్కల ధరలు గణనీయంగా తగ్గడంతో రైతులు లబోదిబోమంటున్నారు. ప్రారంభంలో మాత్రమే బస్తా ధర రూ.8500 ఉండగా వారం రోజుల తర్వాత నుంచి తగ్గుతూ ప్రస్తుతం రూ.7000 ధరకు పడిపోయింది. పిక్క నాణ్యత బట్టి రూ. 7500ల వరకు అమ్ముడుపోతుంది. కొన్నిచోట్ల జీడిపిక్కలు కొనుగోలు చేసే వ్యాపారులంతా సిండికేట్‌లు ఏర్పడి తక్కువ ధర నిర్ణయించి రైతులు దగ్గర నుంచి పిక్కలు కొంటున్నారు. దీంతో, మరో దారి లేక రైతులంతా ధర తక్కువగా ఉన్నప్పటికీ అందుబాటులో ఉన్న వ్యాపారులకే అమ్ముకోవాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. జీడిపిక్కల కొనుగోలుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లయితే రైతులను ఆదుకోవచ్చు. జీడిపిక్కల ధర విపరీతంగా తగ్గినప్పటికీ జీడిపప్పు ధర ఏ మాత్రం తగ్గలేదు. బస్తా జీడిపిక్కల నుండి సుమారుగా 22 నుండి 24 కిలోల జీడిపప్పు లభిస్తుంది. మార్కెట్‌లో కిలో జీడిపప్పు రూ.600 నుండి రూ.700 వరకు అమ్ముడుపోతుంది. దీని ధరను బట్టి చూస్తేఎటువంటి నష్టం వాటిల్లుతుందో తేటతెల్లమవుతుంది. ఏడాదికోసారి కాపుకొచ్చే జీడి మామిడి తోటలపై లాభాలు వస్తాయనే నమ్మకంతో అప్పులు చేసి కుటుంబ పోషణ సాగించుకునే రైతుల పరిస్థితి ఆచమ్యగోచరంగా తయారైంది. జీడిపిక్కలను నిల్వ చేసుకుని ధర పెరిగినప్పుడు అమ్ముకుందామంటే నిల్వ చేసే అవకాశం లేక, అప్పుల బాధ తట్టుకోలేక ఎప్పటికప్పుడు అమ్మేసుకుంటున్నట్లు రైతులు చెబుతున్నారు. ఈ పరిసర ప్రాంతాల్లో జీడి సాగు రైతులు అధికంగా ఉన్నారు జీడిపిక్కలను నిల్వ చేసుకునేందుకు వీలుగా ప్రభుత్వం కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు. గిట్టుబాటు ధర కల్పించేలా ప్రభుత్వ అధికారులు తగు చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.



జీడిపిక్కలు



విద్యార్థినికి సర్టిఫికెట్‌ను ఇస్తున్న ప్రిన్సిపల్

శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో
ఘనంగా గ్రాడ్యుయేషన్ డే సంబరాలు

ప్రజాశక్తి -పాయకరావుపేట: స్థానిక శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో ప్రాథమిక విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే సంబరాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాణిక్యాలరావు మాట్లాడుతూ, ప్రాథమిక విద్యను అభ్యసించిన 5వ తరగతి విద్యార్థులు ఉన్నత విద్యలోకి అడుగుపెడుతున్న సందర్భంగా మున్ముందు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికేట్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఏజీయం సురేష్, రీజనల్ ఇంచార్జీ గోపినాధ్, ఏఓ విజయ్, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇంచార్జీలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



హాజరైన అధికారులు

జాతరకు సహకరించాలి

ప్రజాశక్తి-ఎస్.రాయవరం : మండలంలో రేవుపోలవరం గ్రామంలో ఈనెల 9న జరిగే బంగారమ్మతల్లి జాతరకు మహోత్సవం సందర్భంగా తీసుకోవలిసిన జాగ్రత్తలపై సోమవారం ఆ గ్రామ సచివాలయంలో అధికారులు సమావేశం ఏర్పాటు చేసారు. ఈ జాతరలో ఎటువంటి గొడవలు జరగకుండా ప్రజలు సహాయ, సహకారాలు అందించాలనిఅధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎమ్మార్వో శ్యాం కుమార్, ఎంపీడీవో రామచంద్రమూర్తి, సీఐ నారాయణరావు, ఎస్ఐ పి.ప్రసాదరావు, సర్పంచి ఎం.లోవరజు పాల్గొన్నారు.

8 నుంచి వేసవి శిక్షణ శిబిరం

- గ్రంథాలయ అధికారి జనార్ధన్



ప్రజాశక్తి -నక్కపల్లి : మండలంలోని చినదొడ్డిగల్లు గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాల మేరకు ఈనెల 8 నుండి జూన్ 16వ తేదీ వరకు విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరం నిర్వహించనునట్లు గ్రంథాలయ అధికారి జనార్ధన్ తెలిపారు. వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా విద్యార్థులకు అవసరమగు పుస్తకాలను గ్రంథాలయంలో ఉంచామన్నారు. పిల్లలకు కథలు చెప్పడం, వారితో చెప్పించడం, పుస్తకాలు చదివించడం, స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్, పెయింటింగ్, పేపర్ క్రాఫ్ట్, బొమ్మలు తయారీ వంటి అంశాలపై విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

యాప్‌లపై శిక్షణ

ప్రజాశక్తి-గొలుగొండ: మండల మహిళా సమాఖ్యలో ఎన్ఆర్ఎల్ఎంలో భాగంగా లోకో యాప్‌లపై విఓఎలకు, సిసిలకు సోమవారం శిక్షణా ఇచ్చారు. ఈ శిక్షణలో విఒఎ లాగిన్‌లలో ఏ విధంగా సభ్యుల వివరాలు, సంఘాల వివరాలు ఎలా అప్‌లోడ్ చేయాలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం మంగ, ఎల్‌సి శ్రీను, స్త్రీనిధి మేనేజర్ కనకమహాలక్ష్మి, సిసిలు నాని, నాగేశ్వరరావు, నూకరాజు, అప్పలనాయుడు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న అధికారులు



కలుసుకున్న పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల కలయిక

ప్రజాశక్తి-గొలుగొండ: జోగంపేట పాఠశాలకు చెందిన 2009-10వ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక సోమవారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. వీరంతా అలనాటి విషయాలను గుర్తుకు తెచ్చుకొని సందడి చేశారు. ఒకరి కొకరు యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆనాటి ఉపాధ్యాయులను సత్కరించారు. ఇబ్బందులతో ఉన్న పూర్వ విద్యార్థులను ఆదుకోవాలని పూర్వ విద్యార్థులు నిర్ణయించారు.

కొండ కోనల్లో జగనన్న కాలనీ

గృహ నిర్మాణాలకు ఆసక్తి చూపని లబ్ధిదారులు

ప్రజాశక్తి-కోటవురట్ల: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టా త్మకంగా చేపడుతున్న జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు పందూరు గ్రామంలో లబ్ధిదారులు ఆసక్తి చూపలేదు. పందూరు గ్రామానికి సమీపంలో కొండ పోరంబోకు భూమి సుమారు రెండు ఎకరాల కాలనీలకు కేటాయించారు. దీనికోసం రూ.15 లక్షలతో బ్రిడ్జి నిర్మాణం, రూ.5 లక్షలతో బోరు, కరెంటు వంటి సౌకర్యాలు కల్పించారు. సుమారు ఇక్కడ 61 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి ఇల్లు మంజూరు చేశారు. అయితే ఎవరూ ఇల్లు కట్టుకోవడానికి ఆసక్తి చూపకపోవడంతో నేటికీ ఒక్క ఇల్లు కూడా మొదలు పెట్టలేదు. కొండకు దగ్గరగా ఉండటం కారణంగా నిర్మాణాలు చేపట్టేందుకు వెనుకాడుతున్నట్లు లబ్ధిదారులు వాపోతున్నారు. ప్రస్తుతం కేటాయించిన ఇళ్ల స్థలాల వద్ద అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారింది. మందుబాబులు మద్యం సేవించేందుకు నిలయంగా మారింది.



గృహాలకు కొండల్లో కేటాయించిన స్థలం



నిర్మించిన బ్రిడ్జి

అరుణ పతాక రెపరెపలు

ప్రజాశక్తి- విలేకర్ల బృందం

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే వేడుకలు అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురుస్తున్నా వాడవాడలా జెండా ఆవిష్కరణలు చేశారు. ఎక్కడ చూసినా అరుణ పతాకాలు రెపరెపలాడాయి.

అనకాపల్లి : మేడే సందర్భంగా స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయం వద్ద సీనియర్ నాయకులు ఎ.బాలకృష్ణ పతాక ఆవిష్కరణ చేశారు. ఏపీ బేవరేజెస్, బైపాస్, బాటా సెంటర్, మున్సిపల్ కార్యాలయం, మూడవ జోన్, ఆర్ఎఆర్ఎస్, ఏపీఈపీడీసీఎల్ కార్యాలయం, బిఎస్ఎన్ఎల్ కార్యాలయ, జీవీఎంసీ ట్రీట్మెంట్ ప్లాంట్, ఆర్టీసీకాంప్లెక్స్, ఆటో తదితర ప్రాంతాల్లో సిఐటియు జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు రుత్తల శంకరరావు మాట్లాడుతూ భారతదేశంలో మేడే పతాకావిష్కరణ ప్రారంభించి నేటికి 100 సంవత్సరాలు పూర్తి అయిందన్నారు. వివిధ సంఘాల నాయకులు గంటా శ్రీరామ్, కె.కొండారావు, మందా రాము, రాజు, భీశెట్టి అప్పారావు, బొమ్మాల రాము, వద్ద బి.వాసు, కొణతాల నందేశ్వరరావు, పిఎన్వి పరమేశ్వరరావు, వత్సవాయి శ్రీలక్ష్మి, బొప్పే ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. సిపిఐ కార్యాలయంతో పాటు పట్టణంలో పలుచోట్ల సిపిఐ నాయకులు జెండా ఆవిష్కరణలు చేశారు. బాలేపల్లి వెంకటరమణ, వైఎన్ భద్రం, కోన లక్ష్మణ, పాల్గొన్నారు. మార్టూరు, బవులవాడ, మామిడిపాలెం గ్రామాల్లో ఎఐఎఫ్టియు నాయకులు కోన మోహన్‌రావు, ఎన్ భాస్కర్‌రావు, జెండా ఆవిష్కరణలు చేశారు.



అనకాపల్లిలో వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు



చోడవరంలో...



కొత్తకోటలో...

అచ్యుతాపురం : అచ్యుతాపురం మండల కేంద్రంతో పాటు అభిజిత్, మైతాన్, ఏషియన్ పెయింట్, లారస్, దొరైపాలెం ఫార్మా పరిశ్రమల, రుషిల్ డెకార్, పరిశ్రమల వద్ద, తిమ్మరాజుపేట, హరిపాలెం, కొండకర్ల, దిబ్బపాలెం, దోసూరుతో పాటు 25 ప్రదేశాల్లో సిఐటియు ఆధ్వర్యంలో జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ బ్రిటీష్ పాలనలో 12 గంటలు పని గంటలను కార్మికులు ఐక్యత పోరాడి ఎనిమిది గంటలకు తగ్గించుకున్నారని, సిఐటియు నాయకులు ఆర్.రాము, కె.సోమినాయుడు, రాజాన సత్తిబాబు, రామ్ కుమార్, చిన్న, రాజు పాల్గొన్నారు.

మునగపాక రూరల్ : మునగపాక ఎస్‌బిఐ, తోటాడ జంక్షన్, గవర్ల అనకాపల్లి సుందరయ్య విజ్ఞానం కేంద్రం, రాజుపేట ఇండియా ఫుడ్స్ జీడిపిక్కల కంపెనీ తదితర ప్రాంతాల్లో సిఐటియు జెండాలను నాయకులు ఎస్.బ్రహ్మాజీ, వివి.శ్రీనివాసరావు, ఆళ్ల మహేశ్వరరావు, రామ సూరప్పారావు ఆవిష్కరించారు. ఆడారి రామలక్ష్మి, అరుణ, అంజలి, తులసి, దాడి ఉమా పాల్గొన్నారు.

పరవాడ : మండలంలోని వాడ చీపురుపల్లి, దీపాంజలి నగర్, పవర్ గ్రిడ్, పరవాడ సినిమా హాల్ జంక్షన్, కాటా సంతబయలు, మండల పరిషత్ జంక్షన్, ఫార్మసిటీలోని విజయశ్రీ పరిశ్రమ, బయోకాన్ పరిశ్రమ ప్రాంతాల్లో సిఐటియు జెండాలను ఆవిష్కరించారు. నాయకులు గనిశెట్టి సత్యనారాయణ, పి.మాణిక్యం, చీపురుపల్లి ప్రసాద్, చిట్టిబాబు, ఎం సింహాచలం, వెంకటేశ్వర నాయక్, ఎం.బాబురావు, కె.రమణ, అనకాపల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కె.కోటపాడు : స్థానిక సిఐటియు కార్యాలయం నుంచి మూడు రోడ్ల కూడలి వరకు సిఐటియు ఆధ్వర్యాన ర్యాలీ నిర్వహించారు. చౌడువాడ, ఆనందపురం గ్రామాల్లో జెండా ఆవిష్కరణలు చేశారు. నాయకులు డోకల కుమారి, ఎర్ర దేవుడు, జి.కోటేశ్వరరావు, గండి నాయన బాబు, సూర్యనారాయణ పాల్గొన్నారు.

చోడవరం : సిఐటియు ఆధ్వర్యంలో వెంకన్నపాలెం గ్రామంలో ముఠా కార్మికులు ఎర్రజెండాను ఎగురవేశారు. నాయకులు ఎస్వీ నాయుడు, జోగారావు, అప్పలనాయుడు, గోవిందు, సత్తిబాబు పాల్గొన్నారు.

సబ్బవరం : సబ్బవరం ఎన్టీఆర్ జంక్షన్‌లో సిఐటియు జెండాను రాష్ట్ర ఐద్వా అధ్యక్షురాలు బి.ప్రభావతి ఆవిష్కరించారు. దుర్గమాంబ కళాసీల సంఘ కార్యాలయం, బొడువలసలోని ప్లాస్టిక్ కంపెనీ, సబ్బవరం ఆటో స్టాండ్ ప్రాంతాల్లో సిఐటియు జెండాలను ఎగరవేశారు. నాయకులు బర్ల రమణ, పూడి అప్పల నాయుడు, ఉప్పాడ సత్యవతి, ఎం.గౌరీశ్వరరావు, అనురాధ, కె.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

రాంబిల్లి : రాంబిల్లి, కొత్తపట్నం, నేవీగేట్, వై.లోవ వెంకటాపురం, అప్పారాయుడుపాలెం, మామిడివాడు ప్రాంతాల్లో సీఐటీయూ జెండాలను ఆవిష్కరించారు. కోలాటం, ఆటపాటలతో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిఐటియు నాయకులు జ.దేముడు నాయుడు పాల్గొన్నారు.

కశింకోట : కశింకోట మండల కేంద్రంలో సిఐటియు జెండాను ఆవిష్కరించారు. నాయకులు దాకారపు శ్రీనివాసరావు, శంకర్, ఎం.నాగ శేషు, కె.శాంతి భవాని, ఎస్‌కె రెహమాన్, ఏవి అప్పారావు, లోకేష్, ఎం రమణ పాల్గొన్నారు. ఎఐటియుసి జిల్లా నాయకులు దొరబాబు అరుణ పతాకాన్ని ఎగరవేశారు.



నర్సీపట్నంలో...

వడ్డాది : బుచ్చయ్య పేట మండలం వడ్డాదిలో చెరుకు కాటా వద్ద నుండి సబ్ స్టేషన్ వరకు ర్యాలీ చేసి, అక్కడ జెండా ఎగరవేశారు. స్వీట్స్ పంపిణీ చేశారు. నాయకులు పెనపాత్రుని సాంబశివరావు, ప్రేమ్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

దేవరాపల్లి : మండల కేంద్రంలో సిపిఐ నాయకులు వేమల కన్నబాబు జెండా ఆవిష్కరణ చేశారు. ఆ పార్టీ నాయకులు గరికిన రాజు, రూడీ రామారావు, జి మల్లేష్, కే చిరంజీవి పాల్గొన్నారు.

నక్కపల్లి:నక్కపల్లిలో సిఐటియు ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జాతీయ రహదారి పక్కన ఆటోస్టాండ్, చేపలు మార్కెట్, రాజయ్యపేట ఆటో స్టాండ్ వద్ద ఎర్ర జెండాలు ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు మాట్లాడుతూ, మేడే స్ఫూర్తితో కార్మిక చట్టాలను కాపాడుకోవడానికి కార్మిక వర్గం సమాయత్తం కావాలన్నారు. యూనియన్ నాయకులు రామకృష్ణ, దేవుళ్ళు, నాగేశ్వరరావు, గిరి, నాగు, అర్జున్, నూకరాజు, కృష్ణ, రాజు, ఆనంద్, రమణ, అప్పారావు పాల్గొన్నారు.

మండలంలోని చీడిక గ్రామంలో సిపిఐ ఆధ్వర్యంలో మేడే దినోత్సవం నిర్వహించారు. మండల కార్యదర్శి అజయ్, గిరిబాబు, సోమరాజు, నాగేంద్ర, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్ :పట్టణంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు డి.సత్తిబాబు ఆధ్వర్యంలో మే డే దినోత్సవాన్ని నిర్వహించారు. కాఫీ క్యూరింగ్ కార్మికులు, మున్సిపల్, ముఠా, భవన నిర్మాణ కార్మికులు కృష్ణ బజార్ నుండి కార్మికులు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొర్రా శ్రీనివాసరావు, కుప్పరాల రాజు, రొట్టెల గోవిందు, నానాజీ, రామకష్ణ పాల్గొన్నారు.

మే డే పురస్కరించుకొని ఆర్టీసీ డిపో ప్రాంగణంలో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయం వద్ద ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు డిఎల్ రాజు అధ్యక్షతన మే డే వేడుకలు నిర్వహించారు. డిపో సీనియర్ నాయకులు ఎంప్లాయిస్ యూనియన్ జోనల్ సహాయ కార్యదర్శి వై.రామం జెండాను ఆవిష్కరణ చేసారు. ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఎల్వి రమణ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను తుంగలో తొక్కే విధంగా వ్యవహరిస్తున్నాయన్నారు.ఎల్ఐసి యూనియన్ నాయకులు పడాల్, డిపో సెక్రటరీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

కొత్తకోట:రావికమతం మండలం కొత్తకోట, జి చీడిపల్లి గ్రామాలలో మే డే దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొత్తకోట లో శ్రీ వెంకట సిద్ధి వినాయక ఎలక్ట్రికల్ ప్లంబింగ్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం ఎదురుగా జెండా ఆవిష్కరణ చేశారు.సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె.గోవిందరావు మాట్లాడారు .స్థానిక యూనియన్ అధ్యక్షులు డి.సత్తిబాబు, సీనియర్ ఎలక్ట్రీషన్ పి.రమణాజి, యూనియన్ ఉపాధ్యక్షులు డి.రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి అర్జున్ రావు, కోశాధికారి ప్రభాకర్, యూనియన్ సభ్యులు పూడి నల్లయ్య, యు.శివ పాల్గొన్నారు.జి.చీడిపల్లి గ్రామంలో ఎఐటియుసి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జి. జోగిరాజు, సభ్యులు పులగండం శ్రీను, సేనాపతి శ్రీను పాల్గొన్నారు.

గొలుగొండ: పాత కేడిపేటలో మే డే ఉత్సవాలు సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ సెక్రటరీ వాసుదేవరావు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మేకా సత్యనారాయణ, కొయ్యూరు మండల పార్టీ సెక్రటరీ ఇరువాడ దేవుడు, పాంగి పోలయ్య, సీనియర్ నాయకులు గల్లా సన్యాసిరావు, గల్లా గణేష్, అనిశెట్టి శ్రీను, రేలంగి కిరణ్ కుమార్, నలిని వర్మ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణదేవిపేటలో శ్రీ విశ్వ జ్యోతి భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో మే డే దినోత్సవం జరిగింది. సంఘ అధ్యక్షులు పల్లా గంగరాజు ఏఐటీయూసీ జెండా ఆవిష్కరించారు.

పాయకరావుపేట:పట్టణంలోని విజయ నవదుర్గ ప్రైవేట్ ఎలక్ట్రికల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో. గౌతమి థియేటర్ నుండి వై జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ. నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ సంఘం అధ్యక్షులు గెడ్డమూరి బాబ్జి, సంఘ సభ్యులు. బి.ఎన్.ఎస్. చంటి, పండు, దాసరి శ్రీను, సిగిరెడ్డి పాండు పాల్గొన్నారు.

రావికమతం:మండలంలో కవగుంట గ్రామ పంచాయతీలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దాసరి సూర్యకుమారి వరహాలు జెండాను ఎగర వేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు ప్రగడ నాగేశ్వరరావు, సిద్ధా కృష్ణ, తలుపుల నాయుడు, అచ్చం నాయుడు పలువురు సభ్యులు పాల్గొన్నారు.



నక్కపల్లిలో....



పాయకరావుపేటలో..



పరవాడలో...